W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

7-11-2025


భద్రాద్రి కొత్తగూడెం



## బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి ఘటనలో..
# ఇరువర్గాలకు పోలీసుల షాక్

మణుగూరు పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఘటనపై పోలీసులు వేగంగా చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇరు పార్టీల శ్రేణులపై కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. మణుగూరు తెలంగాణ భవన్‌పై జరిగిన దాడి ఘటనకు సంబంధించి కాంగ్రెస్ కార్యకర్తలు 109 మందిపై ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ) కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ రవీందర్ రెడ్డి చెప్పారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల 10 మందిపై కూడా అట్రాసిటీ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

04







# బొగ్గు ఉత్పత్తి పెంచాలి

భద్రాద్రి బ్యూరో, మహా

- రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి
- 13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి
- భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలి
- రక్షణ పెంపుదలకు మరింత కృషి అవసరం
- మైనింగ్‌తో పాటు అన్ని శాఖల అధికారులు బాగా పనిచేయాలి
- ఏ ఒక్క పని పెండింగ్ లో ఉండకూడదు
- పనితీరులో అలసత్వాన్ని సహించేది లేదు
- అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో సీఎండీ ఎన్.బలరామ్

04

“ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికిగాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని ఆయన సూచించారు. అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని ఆదేశించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు.

“ ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్ధ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పిలుపునిచ్చారు. గురువారం సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు.



05

## మూడు నెలల్లుగా జీతాలు అందక
# మిషన్ భగీరథ కార్మికులు

2000 సంవత్సరం నుండి సిపిడబ్ల్యూ స్కీముల్లో (మిషన్ భగీరథ) పనిచేయుచున్న కార్మికుల పెండింగ్ వేతనాల గురించి నిరసన, వేతనాలు పెంచుట గురించి స్కిల్: సెమీస్కిల్: అన స్కిల్డ్ గురించి అపాయింట్మెంట్ లెటర్ పే స్లిప్పులు పైన చెప్పిన అంశాల్ని అనేకసార్లు ఎల్ అండ్ టి యాజమాన్య దృష్టికి తీసుకొని రావటం జరిగింది.

# ఖమ్మం ఓలా స్టోర్‌కి తాళం వేసిన కస్టమర్



06

ఖమ్మం జిల్లా ఖమ్మం స్టోర్‌లో చోటు చేసుకోన్న బైక్ వివాదం వివరాల్లో కి వెళితే ఓలా ఎలక్ట్రికల్ స్కూటీ కొనుగోలు చేసిన రావినూతల గ్రామనీకి చిందిన కొమ్మినేని సాయి కృష్ణ గత నాలుగు రోజులుగా ఎలక్ట్రికల్ స్కూటీ వర్క్ చేయడం లేదు అని ఓలా మ్యానేజర్ కి కాల్ చేస్తే స్టోర్‌కి వచ్చి ఫోటో దిగితే అప్డేట్ చేస్తాం అన్నారు.



05

# మావోయిస్టుల కాల్పుల విరమణపై సింగల్ లేఖ

తెలంగాణ మావోయిస్టు పార్టీ ఆరు నెలల కాల్పుల విరమణ ప్రకటన నేపథ్యంలో మావోయిస్టు తూర్పు ప్రాంతీయ బ్యూరో ప్రతినిధి సింగల్ పేరిట విడుదలైన లేఖ విప్లవ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

మహా పత్రిక

# అడవా? అశ్వారావుపేటా?

- ప్రశ్నించటం మొదలైంది
- సోషల్ మీడియాలో యువకుడి వీడియో వైరల్
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం
- రహదారి పనులు నత్తనడకన - ప్రజల జీవన విధానం స్తంభన
- అభివృద్ధి పేరుతో ప్రజలు ఎదుర్కొంటున్న బాధలపై ఆవేదన






**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట రహదారి దుస్థితిపై ఒక యువకుడు సోషల్ మీడియాలో పెట్టిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ప్రజల్లో చైతన్యం లేకుండా ఎవరు ఏం చేయలేరు అంటూ ప్రారంభించిన ఆ వీడియో ప్రజల్లో చైతన్యాన్ని రగిలిస్తోంది. మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, అశ్వారావుపేటలో సామాన్యుడికి భద్రత ఉందా? ఎప్పుడు ఏ రాయి ఎటు నుంచి వచ్చి ఎవరి తల పగులుతుందో తెలియని పరిస్థితి అంటూ ప్రశ్నించాడు. రోడ్డు పక్కన వ్యాపారం చేస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇళ్లు దుమ్ముతో నిండిపోవడంతో ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని వివరించాడు. వాహనాలు వెళుతుంటే బుల్లెట్ వేగంతో రాళ్లు ఎగిరి షాపుల అద్దాలను పగలగొడుతున్నాయని, పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే అనేక పత్రికల్లో ఈ సమస్యపై వార్తలు వచ్చినా అధికారులు స్పందించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశాడు. అభివృద్ధి అందరికీ కావాలి కానీ అభివృద్ధి ముసుగులో ప్రజలను చిత్రహింసలకు గురి చేయడం సరైనది కాదు అని యువకుడు వ్యాఖ్యానించాడు. ప్రజల ఇబ్బందులను రాజకీయ కోణంలో కాకుండా మానవ కోణంలో చూసి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

ఒక రాజకీయ పార్టీకి చెందిన యువకులు స్వచ్ఛందంగా వాటర్ ట్యాంకర్లు అద్దెకు తీసుకుని రోడ్లు తడిపే ప్రయత్నం చేశారు. కానీ ఆ కార్యక్రమం ఒక్కరోజుకే ఆగిపోయిందని వారు పేర్కొన్నారు. ఎవరు ఏమి చేయలేరు ప్రజల్లో చైతన్యం రావాలి. ప్రజలంతా పూనుకుంటేనే మార్పు సాధ్యం అని వారు నిస్పృహ వ్యక్తం చేశారు.

## దుమ్ముతో నిండిన అభివృద్ధి

రెండేళ్లుగా కొనసాగుతున్న రహదారి విస్తరణ పనులు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయి. సుమారు 30 కోట్ల రూపాయల వ్యయంతో ప్రారంభించిన రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. రహదారి దుస్థితి వల్ల ప్రమాదాలు, వ్యాధులు, అస్వచ్ఛత రోజురోజుకీ పెరుగుతున్నాయి. మాకు అభివృద్ధి కావాలి కానీ అభివృద్ధి పేరుతో సంవత్సరాల తరబడి ఇబ్బందులు కాదు అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తవ్వకాలు, మురుగు నీరు, దుమ్ముతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. వ్యాపారాలు నష్టపోయి, ఇళ్లలో దుమ్ము పేరుకుపోయి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. అభివృద్ధి ముసుగులో ప్రజలు శిక్ష అనుభవిస్తున్నట్లుగా పరిస్థితి మారింది.



## మార్పు కోసం ప్రజలే పూనుకోవాలి

వీడియో వైరల్ అయిన తర్వాత ప్రజల్లో చైతన్యం చెలరేగుతోంది. ప్రశ్నించనంతవరకు మార్పు రాదు అనే మాటలతో యువత ఆలోచనలో పడింది. అధికారులు స్పందించకపోతే ప్రజలే పూనుకుని మార్పు తేవాలని పిలుపునిస్తూ ఆ వీడియో అశ్వారావుపేటలో చర్చనీయాంశమైంది.

## అడివా అశ్వారావుపేట

గతంలో ఒక మంత్రి అశ్వారావుపేటను సందర్శించినప్పుడు, అశ్వారావుపేట దుస్థితిని చూసి కాంట్రాక్టర్లను, అధికారులను రహదారి పనులపై తీవ్రంగా మందలించారు. ఆ సమయంలో ఆయన ఇది అడివా అశ్వారావుపేటా అని వ్యాఖ్యానించినప్పటికీ, పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదు. ఇప్పుడీ వైరల్ వీడియో ఆ వ్యాఖ్యను మళ్లీ ప్రజల జ్ఞాపకాల్లోకి తెచ్చింది. ప్రశ్నించటం మొదలైంది... కానీ చర్య మాత్రం ఇంకా కనిపించలేదు.



## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి




**ఖమ్మం,మహా:** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఖమ్మం టూ టౌన్ ఎస్ఐ రమేష్ అన్నారు. పోలీస్ కమిష నర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సైబర్ నేరాలపై ప్రజలకు, క్రీడాకారులకు, యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అభివృద్ధి చెందుతున్న సాంకేతికతతో పాటు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్న నేపథ్యంలో సోషల్ మీడియాలో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు.

## యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన: టౌన్ ఏసీపీ



**ఖమ్మం, మహా:** ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మమత మెడికల్ కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సెమినార్ కార్యక్రమానికి హాజరైన ఏసీపీ మాట్లాడుతూ.. విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని, సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు. ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని అన్నారు. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని సూచించారు.

## వెట్ ల్యాండ్ పరిరక్షణతో పర్యావరణానికి మేలు



**ఖమ్మం, మహా:** వెట్ ల్యాండ్ పరిరక్షణతో పర్యావరణానికి మేలు జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన వెట్ ల్యాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి పాల్గొన్నారు. వెట్ ల్యాండ్ కమిటీ బాధ్యతలు, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కమిటీ సభ్యులకు జిల్లా అటవీ శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చిత్తడి భూముల (వెట్ ల్యాండ్) సంరక్షణ కోసం 2017 సంవత్సరంలో ప్రభుత్వం కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టిందని అన్నారు. వెట్ ల్యాండ్ గుర్తింపు, సంరక్షణ కోసం జిల్లా వెట్ ల్యాండ్ కమిటీని కలెక్టర్ చైర్మన్ గా ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రాథమికంగా నోటిఫై చేసేందుకు రాష్ట్రంలో 11 వేల 468 వెట్ ల్యాండ్ లను గుర్తించడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో 467 వెట్ ల్యాండ్ లు 8 వేల 911 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్నట్లు తేలిందని అదనపు కలెక్టర్ తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణి



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, బ్రీత్ హాస్పిటల్ ప్రముఖ వైద్యుడు డాక్టర్ గోపగాని సురేందర్ గురువారం పరీక్ష ప్యాడ్స్ లను పంపిణి చేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా పరీక్ష ప్యాడ్స్ లను పంపిణి చేసినట్లు సురేందర్ తెలిపారు. పాఠశాలలో చదువుకుని డాక్టర్ అయ్యానని, ప్రభుత్వ పాఠశాలలో చదువు తల్లి ఒడి లాంటిదని చెప్పారు. విద్యార్థి దశలోనే కష్టపడి చదవాలని, తద్వారా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.మాజీ సర్పంచ్ గోపగాని కమలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పడవ పై వెళ్తూ.. పంట నష్టపరిహారం రాసిన ఏఈవో



**కూసుమంచి, మహా:** వృత్తి పట్ల నిబద్ధత, రైతులకు న్యాయం చేయాలనే సంకల్పం ఏమో కానీ ఈ ఉద్యోగి చేసిన పనికి సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. తుఫాన్ వల్ల దెబ్బతిన్న పొలాలను పరిశీలించిందేకు ఓ పోలానికి దారి లేకపోవడంతో పడవలో వెళ్ళాడు ఓ అధికారి.. కూసుమంచి మండలం పాలేరు క్లస్టర్ ఏఈఓ సాయిరాం తన వృత్తి పట్ల నిబద్ధత చాటారు.. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పొలాలను పరిశీలించడానికి ఓ మత్స్యకారుని సహాయంతో చెరువులో పడవ ప్రయాణం చేసి తుఫాన్ కారణంగా నష్టపోయిన ఓ రైతు పొలాలను పరిశీలించాడు.. ఈ ఫోటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారడంతో పలువురు ఏఈఓ సాయిరాం కు అభినందనలు తెలియజేస్తున్నారు. రైతు పొలంకు వెళ్ళడానికి దారి లేకపోవడంతో అప్పటికే ఒకసారి వాయిదా వేసుకున్నారు.. కానీ రైతు నష్ట పోవద్దని ధైర్యం చేసి ఇలా పడవలో వెళ్ళాడు.. అందరూ ఏఈఓ సాయిరాం సార్ సలాం మీకు అంటున్నారు..ద్యార్థి, బ్రీత్ హాస్పిటల్ ప్రముఖ వైద్యుడు డాక్టర్ గోపగాని సురేందర్ గురువారం పరీక్ష ప్యాడ్స్ లను పంపిణి చేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా పరీక్ష ప్యాడ్స్ లను పంపిణి చేసినట్లు సురేందర్ తెలిపారు. పాఠశాలలో చదువుకుని డాక్టర్ అయ్యానని, ప్రభుత్వ పాఠశాలలో చదువు తల్లి ఒడి లాంటిదని చెప్పారు. విద్యార్థి దశలోనే కష్టపడి చదవాలని, తద్వారా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపగాని కమలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మల్లయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**నేలకొండపల్లి, మహా:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా తమ ప్రతిభ సామర్థ్యాలను ప్రదర్శించాలని మండలంలోని రాయగూడెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు అన్నారు. గత రెండు రోజుల క్రితం నేలకొండపల్లి కొత్త కొత్తూరులోని సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ లో జరిగిన మండల స్థాయి పాఠశాల కబడ్డీ పోటీలలో రాయగూడెం పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కబడ్డీలో ప్రథమ బహుమతిని గెలుచుకున్న విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మెడల్స్ తో పాటు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా వారిలో మానసిక ఉల్లాసం, వికాసంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. తద్వారా విద్యార్థులు ఎంచుకున్న రంగాలలో రాణించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. సామాజిక కార్యక్రమాలలో కూడా విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుంతరమోని నాగార్జున, సత్యనారాయణ, రాజు, నాగేశ్వరరావు, మాధవి లత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కరుణించరా ...మహాప్రభో





**అశ్వపురం.మహా:** ఎన్నిసార్లు చెప్పినా అదే(అథో)గతి మారని తీరుతో.. తప్పని రోగాలు ప్రయాణికుల ప్రాణాలు గాలిలో దీపాలు ప్రాణాలు పోయిందాకా పట్టించుకోరా అశ్వాపురం మండల కేంద్రంలో అధికారుల నిర్లక్ష్యంతో ఆగిన రోడ్డు విస్తరణ పనులు.గత ప్రభుత్వం లో అప్పటి పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మండల కేంద్రంలో ప్రధాన రహదారికి రెండు వైపులా డ్రైనేజీ మరియు నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరణ సెంట్రల్ లైటింగ్ కోసం నాలుగు కోట్ల రూపాయలను ప్రభుత్వం నుంచి మంజూరు చేపించినారు.బిఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి రెండు పక్కల డ్రైనేజీ నిర్మాణం పూర్తయినది. తదుపరి నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు సదరు గుత్తేదారు చేపట్టగా ఇంతవరకు దాదాపు రెండు సంవత్సరాల కాలంగా పూర్తిచేయ లేదు. రోడ్డు విస్తరణ కోసం తవ్వి పనులు మరిచారు. ఇలా తువ్వి వదిలేసిన రోడ్డుపై వాహనాలు ప్రయాణిస్తున్నప్పుడు వచ్చిన దుమ్మూ ధూళి తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఉదయం ,సాయంత్రం పూట నిర్వహించే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వద్ద దుమ్ము ధూళితో నిండిపోతుంది. జాగ్రత్తలు తీసుకున్నా దుమ్ము పడటంతో

# జాబ్ మేళాలు.. నిరుద్యోగులకు వరం

- 12న జరిగే మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి
- అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించాలి
- విజయవంతంకోసం విస్తృత ప్రచారం కల్పించండి
- హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి
- కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు





**భద్రాద్రి బ్యూరో, మహా:** సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో ఈనెల 12న కొత్తగూడెం క్లబ్లో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్నారని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక కొత్తగూడెం క్లబ్లో జాబ్ మేళా సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం కేంద్రంగా జరిగే ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయని చెప్పారు. జిల్లా నలు మూలల నుండి 10వేల మందికి పైగా హాజరయ్యేలా జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు. మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్మేళా నిరుద్యోగల పాలిట వరంగా మారుతుందని, ఆర్థికంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. 10వ తరగతి పాస్ అయిన వారి నుండి మొదలుకుని, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఏ, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేట్, బిఇ, బిటెక్, ఎంటెక్, తదితర చదువులు చదివిన వారంతా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందేందుకు హాజరుకావచ్చని చెప్పారు. కనీసం రూ.13 వేల నుండి మొదలుకుని రూ.10 లక్షల వరకు నెల ప్యాకేజీతో జీతాలు వచ్చే అవకాశం ఉందని, దిగ్గజ సాఫ్ట్వేర్, ఫార్మసీ కంపెనీలతో పాటు పలు కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. జాబ్ మేళాకు హాజరయ్యేందుకు ముందుగా రిజిస్ట్రేన్ చేయించుకోవాల్సి ఉంటుందని, క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని ఎంఎల్ ఏ చెప్పారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వీలుకాని వారు కూడా నేరుగా హాజరై స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్మేళాలో పాల్గొనవచ్చని, ఒక్కొక్క అభ్యర్థి కనీసం 5 కం పెనీలు నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు అయ్యే విధంగా టోకెన్ పాస్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, ఉద్యోగానికి అభ్యర్థులు ఎంపికైన వెంటనే అక్కడికక్కడే ఆయా కంపెనీలు ఉద్యోగం కల్పిస్తున్నట్లు ఒప్పంద పత్రాలను కూడా ప్రముఖుల చేతుల మీదుగా అందిస్తారని చెప్పారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ జాబ్మేళాలో జిల్లాలోని 40 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులు ఇందుకు సంబంధించి ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. అనంతరం జాబ్ మేళా ప్రచార పోస్టర్ను విడుదల చేశారు. తాసిల్దార్ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మురళీధర్, సింగరేణి ఎసీ-2 జిఎం కోటిరెడ్డి, ఏజిఎం(సివిల్) రామకృష్ణ, డిజిఎం(పర్సనల్) మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, జాబ్ మేళా కో-ఆర్డినేటర్ చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డిఓ మధు, కార్పొరేషన్ కమీషనర్ సుజాత, డిఎస్పి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, గుర్తింపు సంఘం నాయకులు వట్టికొండ మల్లిఖార్జునరావు, నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, జి.వీరస్వామి, తహాశిల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాల అమలుపై కేంద్ర బృందం సంతృప్తి



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురు వారం సిఆర్ఎం(కామన్ రివ్యూ మిషన్) బృందం జిల్లా ఆరోగ్య కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా ఆరోగ్య వ్యవస్థ, జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్ హెచ్ ఎం) కింద అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, వైద్య సిబ్బంది పనితీరు ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా సిఆర్ఎం బృంద సభ్యులు డాక్టర్ గురిందర్ బీర్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలు ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ, వైద్య సదుపాయాల మెరుగుదలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నారని ఆరోగ్య సేవల నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని బృందం అభిప్రాయపడింది.

## మోడల్ అంగన్వాడీ రూపకల్పనలో భాగస్వామ్యం అవ్వండి

**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలను ఆధునికంగా సురక్షితంగా పిల్లల స్నేహపూర్వక వాతావరణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో "మోడల్ అంగన్వాడీ డిజైన్ ఛాలెంజ్" కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రస్తుత అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించినప్పుడు సౌకర్యాలు భద్రత సౌందర్యం పర్యావరణ స్థిరత్వం వంటి అంశాలలో మెరుగుదలకు విస్తృత అవకాశాలు ఉన్నట్లు గుర్తించామని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రారంభ బాల్య సంరక్షణ విద్య కోసం అంగన్వాడీలను ఆదర్శ ప్రదేశాలుగా అభివృద్ధి చేయడమే ఈ డిజైన్ ఛాలెంజ్ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ వివరించారు.

# బొగ్గు ఉత్పత్తి పెంచాలి




**భద్రాద్రి బ్యూరో, మహా:** ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్ధ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పిలుపునిచ్చారు. గురువారం సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని ఆయన సూచించారు. అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని ఆదేశించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు. మైనింగ్ తో పాటు పర్సనల్, రక్షణ తదితర అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లో లేకుండా అన్ని పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుండాలన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఏ అధికారికి లేదా ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సింగరేణి సంస్థను సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీగా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని, కానీ గత ఏడాది దురదృష్టవశాత్తు మూడు మరణాలు సంభవించాయని, ఈ ఏడాది ఒక్క మరణం కూడా జరగకుండా ప్రమాదాలను నివారించడానికి అందరు అధికారులు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు. ఇదిలా ఉండగా కొత్త ప్రాజెక్టులపై కూడా ఆయన సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి కల్లా కనీసం ఆరు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. అలాగే మిగిలిన కొత్త గనులకు ఇంకా సాధించవలసి ఉన్న అవసరంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ఏడాది మొత్తం నాలుగు గనులు ప్రారంభించుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం.తిరుమలరావు, ఈడి కోల్ మూమెంట్ బి.వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగేన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మార్కెటింగ్ టి.శ్రీనివాస్ ఇంకా వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లుప్రత్యక్షంగానూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు ఇందిరమ్మ చేతి సంచులు పంపిణీ



**నేలకొండపల్లి,మహా:** ప్లాస్టిక్ రహిత సమాజంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు"దారులకు ఇందిరమ్మ చేతి సంచులను పంపిణీ చేశారు. మండలం లోని కోనాయిగూడెం లో ప్రభుత్వ చౌకదుకాణం డీలర్ వద్దె సుబ్బారావు చేతుల మీదుగా గురువారం కార్డుదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పర్యావరణం పరిరక్షణ లో భాగంగా ప్రభుత్వం ప్లాస్టిక్ రహిత సంచులను అందిస్తున్నట్లు తెలిపారు. చేతి సంచులను కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం ను పూర్తిగా తగ్గించుకోవాలని సూచించారు. ప్రజలను చైతన్యం చేసేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్కుమార్. ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు తిగుళ్ల భాస్కర్, గ్రామ దీపిక కొమ్మినేని లిపుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో వైద్య శిబిరాలు



**టేకులపల్లి - మహా:** మండలంలోని సులానగర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆదేశానుసారం గ్రామాలలో వైద్య శిబిరాలు, ఆరోగ్య సమావేశాలు ఆదికర్మ యోగి గ్రామసభలు నిర్వహించారు ఈ శిబిరాలలో అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ప్రథమ చికిత్స అందించారు కస్తూరిబా గాంధీ బిసి బాలుర హాస్టల్లో జరిగిన వైద్య శిబిరంలో వైద్యాధికారి పాల్గొని పిల్లలను పరీక్షించి అవసరమైన వారికి తగు చికిత్సను అందించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పిల్లలతో మాట్లాడుతూ చలికాలంలో చర్మ శ్వాస సంబంధిత వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తాయని పిల్లలందరూ వ్యక్తిగత పరిశుభ్రతని పాటించాలని కోరారు బొమ్మనపల్లి కుంటల్ల సులానగర్ సంపత్ నగర్ దుబ్బ తండా కొత్త తండా చింతోనిచలక తండా బోడు కోయగూడెం గంగారం టేకులపల్లి గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు సలహాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమాల్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ఆరోగ్య విస్తరణ అధికారి దేవ సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ గుజ్జ విజయ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హారిక ధరణి శైలజ ఇంద్రజ అమూల్య ఏఎన్ఎంలు మానస కమల రమా కుమారి కళావతి వీరభద్రమ్మ సులోచన స్వప్న వెంకటరమణ అరుణకుమారి సుజాత లక్ష్మీ బాయి చంద్రకళ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి హాకీ జట్టుకు రాధిక కాన్సెప్ట్ విద్యార్థి కౌశిక్ ఎంపిక



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న 69వ ఎస్జిఎఫ్ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా అండర్-14 హాకీ విభాగంలో మణుగూరు రాధిక కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి కౌశిక్ జిల్లా హాకీ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి గురువారం విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని, క్రమశిక్షణతో క్రీడలను కొనసాగిస్తే భవిష్యత్తులో మంచి అవకాశాలు దక్కుతాయని సూచించారు. డిసెంబర్లో జరిగే మ్యాచ్లలో కూడా కౌశిక్ ప్రతిభ కనబరిచి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కౌశిక్ ను అభినందించిన వారిలో డైరెక్టర్లు జయసింహా రెడ్డి, సంపత్ రెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, నూకారపు రమేష్, ప్రధానోపాధ్యాయుడు నరేష్, కోఆర్డినేటర్లు ఉష, కీర్తి, పీఈటీ ఉపాధ్యాయులు నరేందర్, చంద్రకళ, ఉపాధ్యాయ బృందం సభ్యులు ఉన్నారు.

## పీఎం శ్రీ నిధులు సమర్థవంతంగా వినియోగించాలి

**ఖమ్మం,మహా:** పీఎం శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో పీఎం శ్రీ నిధుల వినియోగంపై సంబంధిత అధికారులతో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన 28 పీఎం శ్రీ పాఠశాలలకు నిధులు మంజూరు అయ్యాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించు కుంటూ, పిల్లలకు మెరుగైన విద్యాబోధన అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పిఎంశ్రీ పాఠశాలలో క్రీడల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, యూత్ ఎకో క్లబ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పిఎం శ్రీ పాఠశాలల్లో చదివే పిల్లలకు పరిశ్రమల విజిట్ తీసుకొని వెళ్లాలని, దీనికి సంబంధించి కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అవసరమైన వాహనాలు రవాణా శాఖ అధికారి సహకారంతో ఏర్పాటు చేయాలని అన్నారు.



## తెలంగాణ భవన్‌పై దాడి ఘటనలో ఇరు పార్టీ శ్రేణులపై ఏట్రాసిటీ కేసులు

**మణుగూరు, మహా:** మణుగూరు పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఘటనపై పోలీసులు వేగంగా చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇరు పార్టీల శ్రేణులపై కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. మణుగూరు తెలంగాణ భవన్‌పై జరిగిన దాడి ఘటనకు సంబంధించి కాంగ్రెస్ కార్యకర్తలు 109 మందిపై ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ) కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ రవీందర్ రెడ్డి చెప్పారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల 10 మందిపై కూడా అట్రాసిటీ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోందని, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్న ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం అదనపు పోలీసు బలగాలను మణుగూరులో మోహరించామని డీఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు.

## అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం



**నేలకొండపల్లి, మహా:** అయ్యప్ప స్వామి భక్తుడు మాలధారణ స్వీకరించిన భక్తులకు నిత్య అన్నదానం చేపట్టారు. నేలకొండపల్లి కి చెందిన చికెన్ సెంటర్ వ్యాపారి భూక్యా ఉపేందర్ నాయక్ అనే అయ్యప్ప భక్తుడు అయ్యప్ప స్వామి పై ఉన్న భక్తి భావం తో మాల వేసుకున్న భక్తులకు 41 రోజుల పాటు నిత్య అన్నదానం చేపట్టారు. ప్రతీ రోజు దాదాపు 300 మంది భక్తులకు నిత్య అన్నదానం చేస్తున్నారు. ఈ సందర్భంగా అన్నదాత భూక్యా ఉపేందర్ మాట్లాడారు....అయ్యప్ప స్వామి వలన తనకు మంచి జరుగుతుందని పేర్కొన్నారు. అందుకే ఉడతా భక్తి సహాయంగా తాను అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తనకు అన్నదానం చేసేందుకు స్థలం. ' షెల్టర్ ఇచ్చిన మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## కేఓసిగని ఇంచార్జి మేనేజర్ ఏఐటియూసి మెమోరండం



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి:ఎఐటియుసి గుర్తింపు సంఘం ఆద్వర్యంలో కెఓసి పిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్ అధ్యక్షతన కార్మికులు నాయకులు కేఓసి మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఇంచార్జి మేనేజర్ ఉండం బ్రహ్మం సమస్యలతొ కూడిన వినతిపత్రం అందజేశారు అనంతరం బ్రాంచ్ సహయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కార్మిక సమస్యలు పరిష్కరించాలని, తక్షణమే మెడికల్ బోర్డును ప్రారంభించాలని,కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని, అలవెన్స్ ( పెర్క్స్) పై పన్నును కోల్ ఇండియా మాదిరిగా మనకు కంపెనీ చెల్లించాలని, మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ ఉద్యోగులను వెంటనే నియామాక పత్రాలు ఇవ్వాలని, మారుపేరులతో ఉద్యోగం చేస్తున్న వారి సమస్యను పరిష్కరించి వారికి అవకాశం కల్పించాలని,డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని,ఎన్నో రోజుల నుంచి పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను తక్షణమే నిర్వహించాలన యాజమాన్యంను డిమాండ్ చేశారు.

## ఉచిత వైద్య పరీక్షలు



**చింతకాని,మహా:** చింతకాని మండలంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో వంట వండే వారికి గురు శుక్రవారాలలో మండలంలోని అన్ని పాఠశాలలో ఉన్న వారికి జిల్లా లోకల్ బాడీ అదనపు కలెక్టర్ మరియు ఇన్చార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశాల మేరకు అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల ప్రకారం మన మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ మరియు మండల విద్యాశాఖ అధికారి రామారావు ఆధ్వర్యంలో గురువారం రక్త పరీక్షలు అనగా హైటు వెయిట్ మరియు కంప్లీట్ బ్లడ్ పిక్చర్ సీరం క్రియాటిన్ ఆర్ఎఫ్ టి మరియు ఎల్ఎఫ్టి టైఫాయిడ్ మొదలైన పరీక్షలను నిర్వహించడం జరిగింది.అదే విధంగా వచ్చిన వారందరికీ ఆరోగ్య విద్య మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పిడిఎమ్ఓస్ సోయల్ అనిల్, సుప్రియ ,గ్రీష్మ, మధుమయి, సూపర్వైజర్లు రేచల్ రాణి, వీరేందర్, నాగేశ్వరరావు, కృష్ణారావు ,శ్రీనివాస్, రజిని ,ఆశలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల తరలింపు నిర్ణయాన్ని ఉపసంహరించాలి..



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను కృష్ణసాగర్ అడవి ప్రాంతానికి తరలించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్న సమాచారం మేరకు మాజీ జడ్పిటిసి సభ్యురాలు పాల్వంచ దుర్గా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల తరలింపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు, దీంతోపాటు జిల్లా కలెక్టర్, రాష్ట్ర సాంకేతిక విద్యా కమిషనర్, ముఖ్యమంత్రి కార్యాలయం, విద్యాశాఖ మంత్రి, గవర్నర్ లకు వినతిపత్రాలు పంపానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. మణుగూరు పాలిటెక్నిక్ కళాశాల ద్వారా సబ్ డివిజన్ లోని గ్రామీణ, గిరిజన విద్యార్థులకు సాంకేతిక విద్యను అభ్యసించే గొప్ప అవకాశం దొరికిందన్నారు. ఈ కళాశాల ద్వారా విద్యార్థులు సింగరేణి, బీటీపీఎస్ వంటి పరిశ్రమల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇండస్ట్రియల్ ఎక్స్ పోజర్ వంటి అనుభవాలు పొందుతున్నారన్నారు.కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శ్రీకాంత్, గిరిజన సంఘం ప్రతినిధులు సోమయ్య, రాజేశ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు సైబర్ క్రైమ్ డ్రగ్స్ నియంత్రణపై అవగాహన




**కొత్తగూడెం రూరల్, మహా:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని గురువారం కొత్తగూడెం జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి బి.అశోక్ కుమార్ చే సైబర్ క్రైమ్ అండ్ డ్రగ్స్ నియంత్రణ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి బి.అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో భారతదేశంలో సైబర్ క్రైమ్ కేసులు వృద్ధి చెందుతున్నాయని 2022లో 10.29 లక్షలు ఉన్న సైబర్ క్రైమ్ ఘటనలు 2024లో 22.68 లక్షలకు చేరుకున్నాయని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో వచ్చిన ఫైనాన్షియల్ ఫ్రాడ్స్ ద్వారా రూ.36.45 లక్షలు మోసపోయినట్లు నమోదు అయినట్లుగా పేర్కొన్నారు. ఈ నేరాల నివారణ కొరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన "ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్" అనేక చర్యలు చేపడుతోందని ఇందులో భాగంగా 24,600 మంది పోలీస్ సిబ్బందికి ట్రైనింగ్ అందించబడిందని వివరించారు. నేరాల నివారణ కోసం ఎన్సీబీతో పాటు ఇతర సంస్థలతో కలిసి రైళ్లలో తనిఖీలు మరింత కఠినతరం చేశారని, డ్రగ్స్ వినియోగం యువత ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థను కూడా దెబ్బతీస్తోందని, మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం చేసిన వారికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారని ప్రజలు పోలీసులకు సహకరించాలని అప్రమత్తంగా ఉండాలని హాజరైన ఉద్యోగులందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎంతో పాటు డీజీఎం(పర్సనల్) జీవి మోహన్ రావు, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మావోయిస్టుల కాల్పుల విరమణపై సింగల్ లేఖ

- తెలంగాణ మావోయిస్టు పార్టీ ఒప్పందం వివాదం
- విప్లవ ఉద్యమంలో వెలుగులోకి అంతర్గత తారతమ్యాలు
- జగన్-సింగల్ లేఖలతో మావోయిస్టు వర్గాల్లో గందరగోళం
- మావోయిస్టు భవిష్యత్తు దిశపై కొత్త సందేహాలు

**ఖమ్మం - మహా:** తెలంగాణ మావోయిస్టు పార్టీ ఆరు నెలల కాల్పుల విరమణ ప్రకటన నేపథ్యంలో మావోయిస్టు తూర్పు ప్రాంతీయ బ్యూరో ప్రతినిధి సింగల్ పేరిట విడుదలైన లేఖ విప్లవ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ లేఖలో తెలంగాణ మావోయిస్టు పార్టీ తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందనే ఆరోపణలు చేస్తూ, ఎటువంటి సమాచారం లేకుండానే కాల్పుల విరమణ ప్రకటించడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తమైంది. సీఆర్బీ (సెంట్రల్ రీజినల్ బ్యూరో) తరఫున సింగల్ విడుదల చేసిన ఈ లేఖ మావోయిస్టు వర్గాల అంతర్గత విభేదాలను మరోసారి వెలుగులోకి తెచ్చింది.

### విప్లవ వర్గాల్లో కలకలం

తెలంగాణ మావోయిస్టు పార్టీ ఆరు నెలల కాల్పుల విరమణ ప్రకటనతో విప్లవ వర్గాలు, ప్రభుత్వ వర్గాలు, భద్రతా వ్యవస్థలలో ఊహించని చర్చ మొదలైంది. సింగల్ పేరిట వచ్చిన లేఖ ప్రకారం, తెలంగాణ పార్టీ ప్రభుత్వం తో గోప్యంగా ఒప్పందం కుదుర్చుకోవడం ఊహించని పరిణామమని పేర్కొంది. ఇది పార్టీ మార్గదర్శకాలకు వ్యతిరేకమని, విప్లవ సిద్ధాంతాలను దెబ్బతీసే చర్యగా సింగల్ లేఖలో పేర్కొన్నారు.

### మాకు సమాచారం ఇవ్వలేదు

సింగల్ తన లేఖలో పేర్కొన్నట్టుగా, సెంట్రల్ రీజినల్ బ్యూరో (సీఆర్బీ) ప్రాంతంలో జరుగుతున్న సాయుధ మరియు నిరాయుధ లొంగుబాట్లను తీవ్రంగా ఖండించింది. తెలంగాణ మావోయిస్టు పార్టీ ఎటువంటి అధికారిక నోటీసులు ఇవ్వకుండా, కేంద్ర సంస్థలతో సంప్రదించకుండా కాల్పుల విరమణను ప్రకటించడం బాధాకరమని పేర్కొంది. కనీసం అక్కడి పరిణామాల గురించి మాకు తెలపకపోవడం దురదృష్టకరం," అని సింగల్ లేఖలో ఆవేదన వ్యక్తమైంది.

### తూర్పు ప్రాంతీయ బ్యూరో ఆందోళన

గత కొద్ది నెలలుగా ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో చోటుచేసుకున్న లొంగుబాట్లు పార్టీకి తీవ్రమైన దెబ్బతీశాయని సింగల్ పేర్కొన్నారు. పార్టీ నిబద్ధత, కేడర్ మానసిక స్థితి, విప్లవ ఉద్యమ దిశ మారుతుందనే ఆందోళనను వ్యక్తం చేశారు. "విప్లవ ఉద్యమం ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగాల్సిందే. ఇది తాత్కాలిక దశ," అని లేఖలో పేర్కొన్నారు.

### జగన్ పేరిట మరో లేఖ..గందరగోళానికి దారి

తెలంగాణ మావోయిస్టు పార్టీ తరఫున జగన్ పేరిట మరో లేఖ వెలువడిందని, అందులో కూడా కాల్పుల విరమణను మరో ఆరు నెలలు పొడిగించామని పేర్కొనడం మరింత గందరగోళానికి దారి తీసింది. ఒకవైపు సీఆర్బీ ప్రతినిధి సింగల్ విమర్శలు చేస్తుండగా, మరోవైపు తెలంగాణ పార్టీ నాయకత్వం ప్రభుత్వానికి దగ్గరవుతున్నట్టు సంకేతాలు ఇవ్వడం విప్లవ వర్గాల్లో విభిన్న అభిప్రాయాలకు దారితీస్తోంది.

### మావోయిస్టు భవిష్యత్తుపై సందేహాలు

ఈ లేఖల ద్వారా మావోయిస్టు పార్టీ అంతర్గత విభేదాలు మరింత బహిర్గతమవుతున్నాయి. ప్రభుత్వంతో చర్చల మార్గంలోకి రావాలా, లేక పాత పంథాలోనే సాగాలా అన్న దానిపై మావోయిస్టు నాయకత్వం విభేదిస్తున్నట్లు కనిపిస్తోంది. విప్లవ చరిత్రలో ఇలాంటి విరామాలు అనేకం జరిగినప్పటికీ, ఈసారి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణలో మావోయిస్టు ప్రభావం తగ్గిన ఈ సమయంలో, ఇలాంటి ప్రకటనలు మావోయిస్టు దిశపై మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

## మూడు నెలలుగా జీతాలు అందక మిషన్ భగీరథ కార్మికులు

**తల్లాడ, (మహా) :** 2000 సంవత్సరం నుండి సిపిడబ్ల్యు స్కీముల్లో (మిషన్ భగీరథ) పనిచేయుచున్న కార్మికుల పెండింగ్ వేతనాల గురించి నిరసన, వేతనాలు పెంచుట గురించిస్కిల్: సెమీస్కిల్: అన స్కిల్డ్ గురించి అపాయింట్మెంట్ లెటర్ పే స్లిప్పులు పైన చెప్పిన అంశాల్ని అనేకసార్లు ఎల్ అండ్ టి యాజమాన్య దృష్టికి తీసుకొని రావటం జరిగింది. మీరు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించటం కార్మికుల్ని ఇబ్బందులకు గురి చేస్తూ అగ్రిమెంట్ ప్రకారం ప్రతినెల జీతాలు ఇస్తామని ఇవ్వకపోవడం కార్మికుల పడుతున్న బాధలు వర్ణాతితంగా ఉన్నాయి కార్మికులు ఆవేదాన వ్యక్తం చేశారు,మేము



ఎప్పుడైనా స్కీములు బంద్ చేసి ధర్నా చేస్తే తప్ప మీరు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. అనేకమార్లు డిపార్ట్మెంట్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లగా డిపార్ట్మెంట్‌కి ఎటువంటి సం బంధం లేదు ఎల్ & టి కంపెనీవారు మీకు జీతాలు ఇవ్వాలి వారిని అడగమని మీ ముందే తెలియజేయడం జరిగింది బిల్లులకి అగ్రిమెంట్‌కి మాకు ఎటువంటి సంబంధం లేదు కాబట్టి మీరు కార్మికులకు జీతాలు చేయాలని తెలియపరిచారు అని కార్మికులు చెప్పడం జరిగింది. 2000 సంవత్సరం సిపిడబ్ల్యూఎస్ స్కీములలో మీ ఎల్ ఎన్ టి కంపెనీ వారు మిషన్ భగీరథ కార్మికులుగా గుర్తించి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మిషన్ భగీరథ జిల్లా అధ్యక్షుడు వేల్పుల అనంతరాములు, ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పళ్ళ మధుసూదన్ రెడ్డి, సహాయ కార్యదర్శి గొడ్ల నరసింహారావు, కోప్పూరి నాగేశ్వరరావు, రాజబాబు, ఉపేందర్ తదితర పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మణుగూరు, మహా :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును సురక్షితంగా నిర్మించుకోవాలని మణుగూరు ఎస్సై శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. నేటి యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ క్రైమ్‌ల విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని, బెట్టింగ్ యాప్స్‌కు దూరంగా ఉండాలని, తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పరాదని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం మేలు చేస్తూనే కీడు కూడా కలిగించే ప్రమాదం ఉందని, అందువల్ల జాగ్రత్త అవసరమని అన్నారు. మహిళల భద్రత కోసం షీ టీమ్ బృందాలను ఏర్పాటు చేశామని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా మహిళలు షీ టీమ్ సాయాన్ని పొందాలని ఆయన సూచించారు. యువత చదువుపై, ఆరోగ్యంపై శ్రద్ధ చూపి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐటీఐ సిబ్బంది జివి కృష్ణారావు, ఎం శ్రీనివాసరావు, ఏ నరసయ్య, వేణుగోపాల్ నాయుడు, ఏఎస్ఐ శాంతి, కానిస్టేబుల్ ప్రసాద్‌లతో పాటు ఏటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోష్, ఫోస్కో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**ఖమ్మం,మహా:** పోష్ చట్టం–2013, ఫోస్కో చట్టం–2012 చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్ లకు పోష్ చట్టం 2013, ఫోస్కో చట్టం 2012 చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఉద్యోగ స్థలాల్లో మహిళలు రక్షణ కలిగి ఉండేందుకు 'పోష్ చట్టం' రూపొందించబడిందని, లైంగిక వేధింపులకు గురైన మహిళలు ఫిర్యాదు చేసేందుకు అంతర్గత కమిటీలు, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. లైంగిక వేధింపుల సంఘటన జరిగిన 90 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని, చర్యల్లో నిర్లక్ష్యం వహిస్తే సంస్థలకు జరిమానా విధించబడుతుందని వివరించారు. పిల్లలు లైంగిక వేధింపులకు గురి కాకుండా రక్షించేందుకు 'పోక్సో చట్టం' రూపొందించా రని, దీని క్రింద పిల్లలపై లైంగిక వేధింపులు, దాడి, పోర్నోగ్రఫీ వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉండడం, బాధిత పిల్లలకు వైద్య, మానసిక, విద్యా సహాయం అందించే బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, జిసిడిఓ తులసి, ఏపీవో శ్రీనివాస్, బాలల సంరక్షణ జిల్లా కోఆర్డినేటర్ సమ్రీన్, జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### పశు వైద్య శిబిరాలను పరిశీలించిన
# జిల్లా జాయింట్ డైరెక్టర్

**మధిర, మహా:** మధిర మండలంలోని జాలిముడి, ఇల్లెందులపాడు గ్రామాలలో జరిగిన ఉచిత పశు వైద్య శిబిరాలను జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బోడెపూడి శ్రీనివాసరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఉమా కుమారి ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. డాక్టర్ శ్రీనివాసరావు శిబిరాల నిర్వహణను, రైతులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పశు వైద్య సిబ్బందికి శాస్త్రీయ పద్ధతిలో శిబిరాలను నిర్వహించాలని సూచించారు. ప్రతి పశువుకి వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయాలని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మండలంలోని సుమారు 90 శాతం గ్రామాల్లో టీకా కార్యక్రమం పూర్తి అయినట్లు తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా షెడ్యూల్ ప్రకారం శిబిరాలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# ఖమ్మం ఓలా స్టోర్‌కి తాళం వేసిన కస్టమర్

**బోనకల్ మహా:** ఖమ్మం జిల్లా ఖమ్మం స్టోర్ లో చోటు చేసుకోన్న బైక్ వివాదం వివరాల్లో కి వెళితే ఓలా ఎలక్ట్రికల్ స్కూటీ కొనుగోలు చేసిన రావినూతల గ్రామ నీ కి చిందిన కొమ్మినేని సాయి కృష్ణ గత నాలుగు రోజులుగా ఎలక్ట్రికల్ స్కూటీ వర్క్ చేయడం లేదు అని ఓలా మ్యానేజర్ కి కాల్ చేస్తే స్టోర్ కి వచ్చి ఫోటో దిగితే అప్డేట్ చేస్తాం అన్నారు సరే అని స్టోర్ కి వెళితే మీది ఎర్రర్ వస్తుంది నేను ఏం చేయలేను అని అనడు మీరు మా స్టోర్ కి తాళం ఏసుకొని వెళ్లండి నేను కంపెనీ కి మెయిల్ చేస్తాను అని స్టోర్ మ్యానేజర్ నాగరాజు అంటున్న వైనం... తాళం వేసిన కస్టమర్

# జాడ లేని మిషన్ భగీరథ నీళ్లు

### ఇబ్బంది పడుతున్న ప్రజలు.. పట్టించుకోని అధికారులు

**జూలూరుపాడు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరిధిలోని పడమట నర్సాపురంలో గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు జాడ కనిపించడం లేదంటూ గ్రామ ప్రజలు వాపోతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాక నిత్యవసరాలకు నీరు లేక నానా ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మిషన్ భగీరథ పంప్ ఆపరేటర్ స్థానికుడు కాకపోవడంతో ఎవరికి చెప్పాలో, ఎవరిని అడగాలో, ఏం జరిగిందో తెలియక సతమతమవుతున్నారు. ఎవరికి చెప్పిన పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నీటి సరఫరాను పునరుద్ధరించి, సమస్యను పరిష్కరించాలని, పంప్ ఆపరేటర్ ను స్థానికులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గురువారం సైబర్ జాగ్రుక్త దివస్‌లో భాగంగా పోలీసులు విస్తృతంగా అవగాహన కార్యక్ర మాలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని టౌన్, రఘునాథపాలెం, తిరుమలయపాలెం, ఏన్కూర్, ఖానాపురం హవెలి స్టేషన్లలో అధికారులు ప్రజలకు, విద్యార్థులకు, యువతకు సైబర్ నేరాలపై చైతన్యం కల్పించారు. టూ టౌన్ ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ సాంకేతికత అభివృద్ధితోపాటు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని చెప్పారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లు, నకిలీ ఆఫర్లు ప్రజల్ని మోసం చేసున్నాయని హెచ్చరించారు. డిజిటల్ అరెస్టులు, వాట్సాప్ వీడియో కాల్స్ ద్వారా మోసాలు జరుగుతున్నాయని, ఇలాంటి సందర్భాల్లో వెంటనే పోలీసులను సంప్రదిం చాలని సూచించారు. తిరుమలయపాలెం ఎస్ఐ జగదీష్, ఏన్కూర్ ఎస్ఐ సంధ్య, ఖానాపురం ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తమ పరిధిలోని విద్యా సంస్థల్లో సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బ్యాంకు వివరాలు, ఓటీపీలు ఎవరికీ ఇవ్వొద్దని విద్యార్థులకు సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, బలమైన పాస్‌వర్డ్‌లను తరచూ మార్చుకోవాలని వివరించారు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కారుణకర్ ఆధ్వర్యంలో ఖమ్మం బస్ స్టాండ్ వద్ద ప్రయాణికులకు సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# పంటల అంచనాల్లో నిర్లక్ష్యం

**నేలకొండపల్లి, మహా:** నేలకొండపల్లి మండలంలో మొంథా తుఫానుకు దెబ్బతిన్న పంటలను సర్వే చేయడంలో అంచనా వేయడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని అనాసాగరం గ్రామంలో కౌలు రైతు ఎడ్ల తిరుపతిరావు సాగుచేసిన వరి పొలం గత వారం రోజుల క్రితం తుఫాను ప్రభావంతో నేలవాలి మొక్కలు రావడాన్ని చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి అనేక వ్యయ ప్రయాసలు కోర్చి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేసిన రైతుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. తుఫాన్ ప్రభావంతో మండలంలోని అనేక గ్రామాలలో చేతికొచ్చే సమయంలో వరి పొలాలు నేలవాలి వారం రోజులు గడిచి మొక్కలు వస్తున్న అధికారులకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు తుఫాన్ తాకిడితో దెబ్బతిన్న పంటలను అధికారులు సర్వే చేసి పంట నష్టం అంచనాలు వేయాలని ప్రభుత్వం చెబుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేమని అడిగితే మన మండలంలో పంటలు ఎక్కడ దెబ్బతిన్నాయంటూ ఎదురు ప్రశ్నిస్తూ రైతుల పట్ల చులకన భావాన్ని ప్రదర్శిస్తున్నారని వాపోయారు. మండలంలోని అనాసాగరం గ్రామానికి చెందిన కౌలు రైతు ఎడ్ల తిరుపతిరావు తాను సాగుచేసిన 14 ఎకరాలలో సుమారు 5 ఎకరాలు నేలవాలి పూర్తిగా దెబ్బ తినడంతో పాటు మిగిలిన పొలం పాక్షికంగా దెబ్బతిన్న విషయం అధికారులకు ఎందుకు కనిపించడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదేశాలను సైతం అధికారులు లెక్కచేయకుండా రైతులను అవమానించేలా మాట్లాడడం సరైనది కాదన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సందర్శించకుంటే రైతుల బాధలు, పొలాల పరిస్థితి ఎలా తెలుస్తుందన్నారు. మండలంలోని అనేక గ్రామాలలో తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయి రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ అధికారులు తక్షణమే స్పందించి తుఫాను ప్రభావంతో నష్టపోయిన పొలాలను సర్వే చేసి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల రైతులను సమీకరించి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు రైతుల పొలాలను సందర్శించిన వారిలో కౌలు రైతు ఎడ్ల తిరుపతిరావు, దండా శివ, సిరికొండ సూరయ్య, జిల్లపల్లి యుగంధర్, బండి జంగం పాల్గొన్నారు.



# కుమ్మరులందరూ ఐక్యంగా పోరాడుదాం

## మల్కారం గ్రామ కమిటీ ఎన్నిక

**దమ్మపేట, మహా:** తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికూడి జయంత్ రావు సూచన మేరకు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బాడిశ శంకరరావు పర్యవేక్షణలో ఈ జిల్లా కుమ్మరులందరూ తమ హక్కులు సాదించడానికి ఐక్యంగా పోరాడాలని మండల కన్వీనర్ గంగాధర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మల్కారం పంచాయతీ లో ఆ సంఘం గ్రామ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష ,కార్యదర్శులు గా నూతులపాటి ఏసుబాబు ,నరసింహారావు,కోశాధికారి సెగ్గెం వెంకటేశ్వరరావు లను ఎన్నుకున్నారు. అనంతరం సెగ్గెం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కన్వీనర్ మాట్లాడుతూ జిల్లాలో ని 23 మండలాలలో కన్వీనర్ కో కన్వీనర్ లను నియమించి వారి ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా కుమ్మరులు ప్రభుత్వం ద్వారా పొందాల్సిన సంక్షేమ పధకాలు ,సబ్సిడీ పదకాలను పొందడం లో వెనుకంజలో ఉన్నారని , అందరూ సమైక్యంగా పోరాడినప్పుడే వాటిని సాదించుకో గలమని తెలిపారు. ఈ నెల 16 వ తేదీన సత్తుపల్లి లో జరిగే కార్తీక వన సమారాదన కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు నూతులపాటి నాగేశ్వరరావు ,కపిలేశ్వరపు బాలాజీ , నూతులపాటి నర్సయ్య ,గున్నేపల్లి కొండలరావు ,జుత్తుక సల్మాన్ రాజు , సోమవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# యాజమాన్య నిర్లక్ష్యంపై ఆందోళన

**మణుగూరు, మహా:** సింగరేణి కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసీ) ఆధ్వర్యంలో కార్మికులు కదం తొక్కారు. ఏఐటియూసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు మణుగూరు ఏరియాలోని అన్ని మైన్స్, విభాగాల వద్ద ఉన్నతాధికారులకు గురువారం మెమొరాండాలు అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ మాట్లాడుతూ.. యాజమాన్యం నిలిపివేసిన మెడికల్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని, పాత విధానంలోనే ఇన్వాలిడేషన్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్‌లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని, సింగరేణి ఉద్యోగుల సొంత ఇల్లు పథకంను అమలు చేయాలని కోరారు. అలవెన్స్‌లపై విధించే ఆదాయపన్నును కోల్ ఇండియా తరహాలో యాజమాన్యమే భరించాలన్నారు. వీకే కోల్ మైన్, జెకే ఎక్స్‌టెన్షన్ ఓసీలను శాశ్వత ఉద్యోగులతోనే నడపాలని, మారుపేర్లతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను విజిలెన్స్ విచారణ అనంతరం సానుకూలంగా పరిష్కరించాలని పేర్కొన్నారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం ఇవ్వాలని, డిసిప్లినరీ చర్యల కోసం 150 మస్టర్లు చేయాలనే సర్క్యులర్‌ను రద్దు చేయాలని, జూనియర్ అసిస్టెంట్ పరీక్షను తక్షణమే



నిర్వహించాలని, ఓవర్‌మెన్ పాస్ అయిన సీనియర్ మైనింగ్ సర్దార్లకు (డిఎంహెచ్ డిప్లొమా హోల్డర్లకు) పదోన్నతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నవంబర్ 8న జీఎం కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల న్యాయమైన సమస్యలను మేనేజ్‌మెంట్ పరిష్కరించకుంటే భవిష్యత్తులో ఉద్యమాన్ని ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పుల్లారావు, ఆఫీస్ బేరర్లు ఆవుల నాగరాజు, గోలి గంగాధర్‌రావు, బి సురేంద్రరావు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ దాట్ల సందీప్‌కుమార్, పిట్ సెక్రటరీలు ఆంటోని రవికుమార్, గుంపెనపల్లి శ్రీనివాసరావు, బి రవికుమార్, ఈసం శ్రీనివాసరావు, మెకానికల్ వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, విఆర్‌యన్ రెడ్డి, కంది శంకర్, మందా కోటేశ్వరరావు, బ్రహ్మం, సలీమ్‌పాషా, బొద్దుకొల్ల సుధాకర్, రంజాన్, సురేష్, రత్నం, ఉడత శివ, బివి సత్యనారాయణ, నాగభూషణం, నాగుల సతీష్, కళ్యాణం రవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు